కుట్రపూరితంగానే ఎమ్మెల్సీ కవిత అరెస్టు

ఎన్నికల్లో పోరాడే శక్తి లేక భయపెట్టాలని చూస్తున్న బీజేపీ

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పలు చోట్ల రాస్తారోకోలు చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

పరిగిలో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

పరిగి, మార్చి 16 : ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పోరాడే శక్తి లేక బీజేపీ కుట్ర పూరితంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయించిందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ఆరోపించారు. లిక్కర్ స్కాంలో నోటీసులు ఇచ్చిన ప్రతిసారి ఎమ్మెల్సీ కవిత విచారణకు హాజరయ్యారని, ఎలాంటి తప్పు లేకున్నా ఈడీచేత కేంద్రం కవితను అరెస్టు చేయించిందని విమర్శించారు. సుప్రీంకోర్టులో కేసు ఈనెల 19వ తేదీన విచారణ జరుగాల్సి ఉండగా అక్రమంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారన్నారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం పరిగిలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ పథకం ప్రకారమే ఈడీ అధికారులు వచ్చి సోదాలు చేసి అరెస్టు చేశారని అన్నారు. ఈ విషయంలో తప్పనిసరిగా న్యాయ పోరాటం చేస్తామన్నారు. గత పదేండ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇతర పార్టీల్లో పటిష్టంగా ఉన్న నాయకులపై ఈడీ కేసులు, ఇన్‌కమ్ టాక్స్ దాడులు చేయిస్తుందని ఆయన ఆరోపించారు. కేసులు నమోదు చేయించి బీజేపీ పార్టీలో చేర్చుకుంటుందని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎదుర్కొనే సత్తా లేక ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధిపొందాలనే ఉద్దేశంతోనే ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు తెరతీసిందన్నారు. ఈ కేసులో ఎమ్మెల్సీ కవిత నిర్దోషిగా వస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అబద్ధపు వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయిందని, హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. రూ.2లక్షలు రుణమాఫీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయలేదన్నారు. రైతుభరోసా కింద ఎకరాకు రూ.15వేలు సంవత్సరానికి ఇస్తామని చెప్పారని, గత యాసంగికి సంబంధించి పాత విధానంలో ఎకరాకు రూ.5వేలు పెట్టుబడి సహాయం సైతం ఇప్పటివరకు మూడు నెలల్లో మూడు ఎకరాల వారికే వచ్చిందన్నారు. మహిళలకు ప్రతినెల ఇస్తామన్న రూ.2500 పథకం ప్రారంభించలేదని, ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వారికి రూ.4వేలకు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ప్రజాపాలన పేరిట దరఖాస్తులు తీసుకొని వంద రోజులు కాలయాపన చేశారని ఆయన దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పరిగి, పూడూరు ఎంపీపీలు కరణం అరవిందరావు, మల్లేశం, దోమ జెడ్పీటీసీ కొప్పుల నాగారెడ్డి, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, పరిగి పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, సీనియర్ నాయకులు రాజేందర్, బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మలిపెద్ది ప్రభాకర్‌గుప్తా, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు కె.వెంకట్‌రాంరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, కౌన్సిలర్లు రవీంద్ర, బి.నాగేశ్వర్, ఎదిరె కృష్ణ, వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు జగన్, శ్రీనివాస్, నాయకులు బి.రవికుమార్, రాజు, శ్రీనివాస్, అబ్దుల్ బషీర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే కుట్ర

వికారాబాద్ : బీజేపీ, కాంగ్రెస్ కుట్రలో భాగమే ఎమ్మెల్సీ కవిత అరెస్టు అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల దొంగ నాటకాలను ప్రజలు బయట పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణలో ఎంపీ ఎన్నికల కోసమే బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను వేధిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి, కమాల్‌రెడ్డి, మల్లికార్జున్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి, సుభాన్‌రెడ్డి, శివకుమార్, అశోకు, రాజగుప్త, మాజీ సర్పంచ్ గౌస్, నాయకులు అంజయ్య, సత్యనారాయణ గౌడ్, ఉపేందర్‌రెడ్డి, ముత్తూజ్‌అలీ, మల్లేశం ముదిరాజ్, రమేశ్, మల్లేశ్ యాదవ్, ప్రవీణ్‌కుమార్, గిరీష్, అనిల్, మహిపాల్, నరసింహ, షఫీ, శ్రీధర్, తేజ పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన దేవాలయం

రుక్మిణీ పాండురంగ స్వామి

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

ముస్తాబైన రుక్మిణీ పాండురంగస్వామి ఆలయం

కులకచర్ల, మార్చి 16 : కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో శ్రీ రుక్మిణీ పాండురంగస్వామి ఆలయ వార్షిక మహోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమవుతాయని దేవాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కరణం నాగేశ్వరరావు తెలిపారు. 17వ తేదీన ద్వజారోహణం, అమృతాభిషేకం, సాయంత్ర 5గంటలకు శకటోత్సవం, రాత్రి 8గంటలకు తొట్టె సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 18న సుప్రభాత సేవ, విశేషఅమృతాభిషేకం, పల్లకీ సేవ, భజనలు నిర్వహిస్తారని, 19న విశేష పంచామృతాభిషేకం, మధ్యాహ్నం 11.15నిమిషాలకు శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 5గంటలకు స్వామి వారి రథోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. కల్యాణం చేయించుకొనే భక్తులు రూ.1016లు చెల్లించాలని కోరారు.

విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేసిన సీఐ

బాలికలు కరాటే నేర్చుకోవాలి

బొంరాస్‌పేట, మార్చి 16 : బాలికలు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రేగడిమైలారం ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన బాలికల ఆత్మ రక్షణ శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన శారీరక ధృఢత్వంతో పాటు మానసికంగా అభివృద్ధి చెందుతారని, ఆత్మస్థైర్యంతో ఉంటారని అన్నారు. బాలికల ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో దోహదం చేస్తుందని సీఐ తెలిపారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ కరీం, సాయిలు, జ్యోతి, హెచ్ఎం శంకరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

తాండూరు, మార్చి 16 : తాండూరు పట్టణం శాంతినగర్‌లోని శ్రీ హరిహరణ్ క్లీనిక్‌లో నేడు నిర్వహించే వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డా.నరేశ్, డా.రమ్య ఒక ప్రకటనలో తెలిపారు. వినికిడి సమస్య ఉన్న వారికి ఇయరింగ్ మిషన్లను ప్రత్యేక డిస్కౌంట్‌పై అందించనున్నామన్నారు. వినికిడి లోపాన్ని, సమస్యలను నివారించడంలో ప్రారంభ రోగ నిర్ధారణ కీలకమన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కుట్ర

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, మార్చి 16: రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసే విధంగా బీజేపీ, కాంగ్రెస్‌లు కుట్రపన్నినట్లు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికమని, అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ఒక రోజు ముందు అరెస్టుకు పాల్పడటంతోనే మోదీ కుట్ర రాజకీయం తేటతెల్లం కాబడిందన్నారు. రెండు పార్టీలు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నాయని, ఓటమి భయంతో ఈ విధమైన చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో సీఎం నియోజకవర్గంలోనే ప్రజలు తాగు, సాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమావేశంలో దౌల్తాబాద్ ఎంపీపీ విజయ్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు కోట్ల యాదగిరి, మహేందర్‌రెడ్డి, భీములు, గోవింద్, రహమత్‌ఖాన్, రాఘవేందర్‌రెడ్డి, శ్రవణ్, నరేశ్, నవాజోద్దీన్, ఫకీరప్ప, కాశప్ప, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ధారూరు, మార్చి 16: బీజేపీ, కాంగ్రెస్ కుట్రలో భాగమే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆరోపించారు. శనివారం ధారూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి రాస్తారోకో చేసి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల దొంగ నాటకాలను ప్రజలు బయట పెడుతారని తెలిపారు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను వేధిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజూనాయక్, ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, అంజయ్య, సంతోష్‌కుమార్, రాములు, చంద్రమౌళి, బీంసేన్‌రావు, మహేష్, రవీందర్‌రెడ్డి, గోవిందర్‌రాజ్‌గౌడ్, వెంకటయ్య, చెన్నయ్య, చంద్రయ్య, చిన్నయ్యగౌడ్, బాబయ్య, వెంకట్‌రాంరెడ్డి, యాదయ్య, దేవేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

బషీరాబాద్, మార్చి 16 : విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని తహసీల్దార్ వై.వెంకటేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలికల, బాలుర, తెలంగాణ మాడల్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఎంఈవో సుధాకర్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఎంఈవోకు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

రాజీతో సమస్యల పరిష్కారం

లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరిస్తున్న న్యాయమూర్తి శ్రీరామ్

కొడంగల్, మార్చి 16: తెలియకుండా జరిగిన ఘటనలతో కేసుల పాలై కోర్టు చుట్టూ తిరుగుతూ మనఃశాంతిని కోల్పోవడం కంటే రాజీ కుదుర్చుకొంటే ప్రశాంతమైన జీవనం కొనసాగించుకోవచ్చని న్యాయమూర్తి శ్రీరామ్ తెలిపారు. శనివారం స్థానిక కోర్టులో జాతీయ మెగా లోక్ అదాలత్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కక్షదారులతో మాట్లాడుతూ రాజీ కుదుర్చుకోవడం వల్ల కలిగే లాభాలను తదితర అంశాలను వివరించారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించబడ్డ కేసులు ఉన్నత కోర్టులో అప్పీలు చేసుకునే అవకాశం ఉండదని, త్వరగా పరిష్కరించుకోడానికి లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నిర్వహించిన లోక్ అదాలత్‌లో మొత్తంగా 57 కేసులు పరిష్కరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు బస్వరాజ్, వెంకటయ్య, ఆనంద్, కురుణాకర్‌రెడ్డి, రాములు, రమేష్, ఏపీపీ యాదయ్య, సీఐ శ్రీధర్‌రెడ్డితో పాటు ఎస్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమం

బీఆర్ఎస్ మహిళా కన్వీనర్ శకుంతలాదేశ్‌పాండే

తాండూరు రూరల్, మార్చి 16 : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రపూరితంగా ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేయించాయని తాండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా కన్వీనర్ శకుంతలాదేశ్‌పాండే శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ స్థాయిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్ర పన్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కవితకు అండగా ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే కవిత బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ

ధారూరు, మార్చి 16: సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకొని బాధితుడికి అందజేసినట్లు ధారూరు ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. శనివారం ధారూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ధారూరు మండల కేంద్రానికి చెందిన షేక్ శంశోద్దీన్ ఈ నెల 5న సెల్‌ఫోన్ ధారూరు మార్కెట్‌లో చోరికి గురైందని ఫిర్యాదు రావడంతో సెల్‌ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అందించినట్లు తెలిపారు.

అనంతసాగర్‌లో ఇసుక వేలం

ఇసుక వేలం పాటలో పాల్గొన్న తహసీల్దార్ మురళీధర్, గ్రామస్తులు

కులకచర్ల, మార్చి 16 : కులకచర్ల మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో శనివారం నిల్వ ఉంచిన ఇసుకను రెవెన్యూ సిబ్బంది వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన చిల్ల మహేశ్ రూ.57,500లకు దక్కించుకున్నాడని కులకచర్ల తహసీల్దార్ మురళీధర్ తెలిపారు. వేలం డబ్బులు డిపాజిట్ చేయగానే ఇసుక తరలించేందుకు అనుమతులు జారీచేస్తామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుకను తరలించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనయ్య, గిర్దావర్ ఖాజా, ప్రజలు పాల్గొన్నారు.

ప్రేమ్‌కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పీఏసీఎస్ చైర్మన్, సిబ్బంది

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

ధారూరు, మార్చి 16: దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ధారూరు మండలం నాగారం గ్రామానికి చెందిన మద్దులపల్లి ప్రేమ్‌కుమార్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను శనివారం ధారూరు పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి పరామర్శించారు. అనంతరం ధారూరు పీఏసీఎస్ కార్యాలయం వద్ద ప్రేమ్‌కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో నర్సింహులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

ఆమనగల్లు, మార్చి16: ఆమనగల్లు పట్టణంలోని అలివేలు మంగ సమేత శ్రీ వెంకటగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం ఆలయ ప్రధాన అర్చకుడు గూడ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో అంకురార్పణ, విశ్వక్‌సేన ఆరాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు నిహాల్, అనిల్‌కుమార్, వెంకటరమణచారి, కృష్ణ చైతన్యచారి, సంజిత్ పాండే, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ప్రధాన అర్చకుడు గూడ కృష్ణమాచార్యులు

'పది' పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తాం

మండల ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్య గౌడ్

పెద్దేముల్, మార్చి 16 : మండల పరిధిలో ఆయా పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలను సీసీ కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లను చేయడం జరిగిందని మండల ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్యగౌడ్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలో ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పదోతరగతి పరీక్షలు జరుగనున్నాయని, మండలంలో మూడు పరీక్షా కేంద్రాలు అందులో పెద్దేముల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో 198 మంది విద్యార్థులు, బాలికల ఉన్నత పాఠశాలలో 182, మంబాపూర్ ఉన్నత పాఠశాలలో 194 మంది మొత్తం 574 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. ఆరుగురు పరీక్షల నిర్వహణ అధికారులు, 33 మంది ఇన్విజిలేటర్లను నియమించడంతోపాటు పరీక్షా కేంద్రాల్లో సరిపడా ఫర్నీచర్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలను ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలను రాయాలని, నిర్ణీత సమయంలో పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LAND FOR SALE

★7.06 Acres Agricultural Land for Sale with 100 Ft. Damber Road @ Jakkepally Village, Yalaal Mandal, 5 Km. from Tandur City, Vikarabad. Ph: 8464939940.
NT-328313

WANTED

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

భూవివాదం కేసులో ఇద్దరికి రిమాండ్

ఆదిబట్ల, మార్చి16: అబ్దుల్లాపూర్ మండలం మన్నెగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 32లోని 2 ఎకరాల 17 గుంటల భూమి వివాదంలో ఈ నెల 3న ఓఎస్ఆర్ కంపెనీకి చెందిన భూమిపై 38 మంది దాడి చేసి ప్రహరీని ధ్వంసం చేశారు. అందులో పని చేస్తున్న కొంత మందిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనలో అంతకుముందే 5 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడు కల్వకుంట్ల తేజేశ్వర్‌రావు అలియాస్ కన్నారావుతో పాటు మరికొంత మంది పరారీలో ఉన్నారు. అందులో జక్కిడి హరినాథ్‌రెడ్డి, జక్కిడి సురేందర్‌రెడ్డిలను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. మిగతా వారి కోసం పోలీస్ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. త్వరలోనే వారిని అరెస్ట్ చేస్తామని అన్నారు.

ఎమ్మార్పీఎస్ సదస్సును జయప్రదం చేయాలి

బొంరాస్‌పేట, మార్చి 16 : కొడంగల్ పట్టణంలో ఈ నెల 25వ తేదీన నిర్వహించే వికారాబాద్, నారాయణపేట జిల్లాల ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ అశోక్‌మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రెండు జిల్లాల్లోని మండల, గ్రామ కమిటీలను పూర్తి చేసి ఈ నెల 25న నిర్వహించే జిల్లా సదస్సుకు మాదిగ ఉప కులాలు, కుల సంఘాలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వెంకట్, దస్తప్ప, కృష్ణ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి

బొంరాస్‌పేట, మార్చి 16 : పేద విద్యార్థులకు సాయం చేస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడుతామని టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, కిసాన్‌బంధు ప్రతినిధి సతీష్ అన్నారు. కిసాన్‌బంధు, టీవీవీ, సెల్స్‌ఫోర్స్ ఆధ్వర్యంలో శనివారం దుద్యాల మండలంలోని చెట్టుపల్లితండా కేజీబీవీ, బొంరాస్‌పేట మండలం చౌదర్‌పల్లి ఉన్నత పాఠశాల, బొట్లవానితండా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అట్లాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిసాన్‌బంధు, టీవీవీల సహకారాన్ని ఎంఈవో రాంరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో టీవీవీ జిల్లా కార్యదర్శి బాకారం చంద్రశేఖర్, కోశాధికారి గోపాల్, దీప్‌సంగాని, సంతోశ్, సతీశ్, విద్య, హారిక, గౌరవ్, రోహన్ చరిత, నరేన్, ఇషిక, ఆయుషి, శివాని, అన్నమాన్, అఖిల, చౌదర్‌పల్లి హెచ్ఎం శ్రీహరిరెడ్డి, కేజీబీవీ ఎస్ఓ రాధిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి/ తాండూర్/కొడంగల్ 80966 77668
జహీరాబాద్/సంగారెడ్డి/సుల్తాన్‌పూర్ 80966 77962